BELIEVERS EASTERN CHURCH
Synod Secretariat,
St. Thomas Nagar, Kuttapuzha P.O.,
Tiruvalla, Kerala, India – 689 103
Ph: (0469) 2630654, 2630771, Fax: (0469) 2630273
www.bec.org, email:info@bec.org

BELIEVERS EASTERN CHURCH

# ఎన్‌సైక్లికల్

నా ప్రియమైన ఎపిస్కోపాస్‌కు, పరిశుద్ధ చర్చ్  యొక్క యాజకులకు మరియు విశ్వాసకులు.

తండ్రియైన  దేవుని ప్రేమ, కుమారుడైన  మన ప్రభువైన యేసుక్రీస్తును  మరియు సదా  మనతో   ఉన్న పరిశుద్ధాత్మ నుండి కృప, కనికరములు  మరియు సమాదానములు  సదా మీకు తోడుగా ఉండును గాక.

మన  ప్రియమైన ఆత్మీయ తండ్రి, హిస్ హోలీనెస్ మెట్రోపాలిటన్ అథనాసియస్ యోహాన్ I, మనలందరిని  విడిచివెళ్లి రెండు వారాలకు  పైగా అవుతున్నది. అయితే   తన  అలుపెరగని  శ్రమ, మన ప్రభువు పట్ల తనకు వున్న ప్రేమ మరియు అనెక సంవత్సరాలుగా మన అందరి  మార్గదర్శకత్వం కోసం తాను చెసిస త్యాగమును బట్టి  తన యెడల మనము  ఎంతో కృతజ్ఞత మరియు హృదయపూర్వక ప్రశంసలను తెలియజెయబద్దులముగా వున్నాము.  అయితె అలా తెలియజెయుటకు మన మాటలు కూడ  సరిపోవు.  ఈ ఆకస్మిక నష్టాన్ని బట్టి  మనమందరము  తీవ్రంగా దుఃఖిస్తున్నప్పటికీ, పరి. పౌలు  మొదటి  థెస్సలొనీకయులు 4:13 లో మనకు గుర్తుచేసినట్లుగా, నిరీక్షణ లెని యితరుల వలె  మనము  దుఃఖించరాదు అని  తెలుసుకోవటమును బట్టి  మనము ఎంతో  ఓదార్పును  పొందగలుగుతున్నాము .

హిస్ హోలీనెస్ మోరన్ మోర్ అథనాసియస్ యోహాన్ I మెట్రోపాలిటన్ యొక్క అంతిమ  వీడ్కోలు సమయంలో, చర్చి అంతా  కలిసి ఒక కుటుంబముగా క్రమశిక్షణతో మీరు చూపిన అద్భుతమైన ఐక్యత ప్రేమ రూపములో ఎంతో అద్భుతంగా కనపరచబడింది. దీనిని బట్టి మీలో ప్రతి ఒక్కరికి మేము మా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము .

మన  ప్రియమైన మెట్రోపాలిటన్ అథనాసియస్ యోహాన్‌ను I గౌరవించడానికి మీరు మీ అమూల్యమైన  సమయంను హెచ్చించి తన  అంత్యక్రియల్లో పాలిబాగస్తులు అగుటకు సుదూరప్రాంతాల నుండి-బస్సు, రైలు, అద్దె వాహనాలు మరియు ఇతర మార్గాల ద్వారా ప్రయాణము చెసి వచ్చి తన అంతిమ  వీడ్కోలు యాత్రలో  మీరు కనపరిచన తెగువ, మీ ప్రార్థనలు, మీ ఉనికి, మీ కృషి ఎంతో గణనీయమైన ప్రభావాన్ని చూపి మా హృదయాన్ని హత్తుకునేలా చెసి మాకు ఎంతో ప్రోత్సాహమును అనుగ్రహించాయి.

మన చర్చి సంప్రదాయాల ప్రకారం, మే 8 నుండి, మన అన్ని చర్చిలలోను అన్ని డయాసిస్‌లలోను మరియు పారిష్‌లలోను 40 రోజుల సంతాప దినాలను పాటిస్తున్నారు . ఈ కాలంలో, మన ప్రియమైన మెట్రోపాలిటన్ అథనాసియస్ యోహాన్ I యొక్క చిత్రపటమును చర్చి లోపల ఉంచి మరియు ప్రేమపూర్వక జ్ఞాపకార్థంగా తనను జ్ఞాపకము చెసుకొనుచూ యథావిధియైన, ప్రార్థనలు అందించబడుతున్నాయి.

**కొన్ని ప్రాముఖ్యమైన విషయాలు** :

మనము ఈ రితిగా ముందుకు సాగుతువెలుతుండగా , మన చర్చికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలు ఈ క్రింద పేర్కొనబడ్డాయి వాటిని నిర్వర్తించుటకు మీ హృదయపూర్వక సహకారాన్ని మేము అభ్యర్థిస్తున్నాము.

- **సంతాప సమావేశాలు:** ప్రతి డయాసిస్‌లలో ప్రజా సంతాప సభను నిర్వహించాలి, అన్ని ప్రధాన చర్చిల అధిపతులను , ముఖ్యమైన క్రైస్తవ పరిచర్య విబాగాల నాయకులను, సమాజంలోని ప్రముఖ వ్యక్తులను , మీ ప్రాంతంలోని ఎన్నికైన ప్రజాప్రతినిధులు అనగా MPలు, MLAలు, ఇతర ప్రముఖ మరియు ప్రభావవంతమైన వ్యక్తులను, ఇతర వ్యక్తులను మరియు మన చర్చి యొక్క మంచిని కోరుకుసేవారిని ఆహ్వానించవలెను. ఈ సంతాప సమావెశాలు ఎందుకనగా మెట్రోపాలిటన్ అథనాసియస్ యోహాన్ I యొక్క జీవితాన్ని, వారు చెసిన పరిచర్యను, వారు ప్రభువుకొరకు తాను పడిన ప్రయాసను, నశించు అత్మలకొరకు తాను చెసిన త్యాగమును జ్ఞాపకము చెసుకొని దానిని ధీవెనకరమైన జ్ఞాపకార్దముగా చెయవలెను.

- **నలభై-దినముల జ్ఞాపకార్థకూడికలు** : మన ప్రియమైన మెట్రోపాలిటన్ అథనాసియస్ యోహాన్ I జ్ఞాపకార్థకూడికలు, మెట్రోపాలిటన్‌గారి గౌరవార్థంగా 16 జూన్ 2024 ఆదివారం నాడు ప్రపంచవ్యాప్తంగా వున్న మన అన్ని చర్చి డయాసిస్ కార్యాలయాలలో , అన్ని విదాల సేవాపరమైన సంస్థలలో మరియు మన పారిష్‌లన్నింటిలలో నలభై-దినముల జ్ఞాపకార్థకూడికను నిర్వహించాలని మేము అభ్యర్థిస్తున్నాము.

- **తన వారసత్వాన్ని కాపాడుకోవడం:** మన గౌరవనీయమైన మెట్రోపాలిటన్ యొక్క ప్రతిష్ఠాత్మకమైన జ్ఞాపకాలను మరియు వారసత్వాన్ని సజీవంగా మనతో పాటుగా ఉంచుకోవడానికి, మీ డయాసిస్ కార్యాలయాలలో , అన్ని విదాల సేవాపరమైన సంస్థలలో మరియు మన పారిష్‌లన్నింటిలలో మరియు విస్వాసుల ఇళ్లలో ఫ్రేమ్డ్ ఫోటోలను వుంచమని మెము మిమ్ముకు కోరుచున్నాము. ప్రింటింగ్ మరియు ఫ్రేమింగ్ కోరకు సూచించిన క్యాప్షన్‌లతో పాటు ఈ ఫోటోల యొక్క అధిక-రిజల్యూషన్ డిజిటల్ కాపీలను మేము మీకు పంపుతాము.

- **తదుపరి మెట్రోపాలిటస్ ఎంపిక:** నలభై-రోజుల మెమోరియల్ సర్వీస్ తర్వాత, పరిశుద్ధ సినాడ్ జూన్ 17,2024 నాడు సెయింట్ థామస్ కమ్యూనిటీ, కుట్టపూజ, పోస్ట్ . తిరువల్ల, కేరళ, భారతదేశం లోని చర్చి ప్రధాన కార్యాలయంలో సమావేశమవుతుంది. ఈ సమావేశ సమయంలో, పరిశుద్ధ సినాడ్ ప్రార్థనాపూర్వకంగా మన చర్చిని ముంధుకు నడిపించుట కోరకు తదుపరి మెట్రోపాలిటన్‌ను ఎన్నుకుంటుంది, ఎంపిక చెసిన మెట్రోపాలిటన్ వారసుడి నియామక వేడుక కోరకు టైమ్‌లైన్‌ను ఏర్పాటు చేస్తుంది మరియు చర్చి యొక్క ఇతర ముఖ్యమైన ఉద్దేశాలు నిర్వహించబతాయి, ఇవన్నీయు మన ప్రియమైన మెట్రోపాలిటన్ అథనాసియస్ యోహాన్ I వారసత్వాన్ని గౌరవించె విదముగా వుండును . ఈ మహత్తర కార్యముకొరకు మన విశ్వాసులందరూ ఐక్యంగా మరియు నిరంతరము ప్రార్థనలు చేయాలని మేము అభ్యర్థిస్తున్నాము.

**అందరము కలసి ప్రార్థిందాము:**

మనము ఈ భారీ మార్పుల ద్వారా ప్రయాణము చెస్తు ముందుకు సాగుతుండగా, ఈ క్రింది విశయాల కొరకు మనస్ఫూర్తిగా ప్రార్థనలు చెయాలని మేము మిమ్ముని ఆహ్వానిస్తున్నాము.

1. **తదుపరి మెట్రోపాలిటస్ ఎంపిక:** గతంలో పరిశుద్ధ చర్చికి మార్గనిర్దేశం చేసిన పరిశుద్ధాత్ముడు, పరిశుద్ధ సినడ్ సభ్యులకు దైవిక జ్ఞానమును, వివేచన మరియు మార్గదర్శకత్వం ద్వారా మన చర్చిని నడుపుటకు బిషప్‌ను ఎన్నుకుంటారు కావున వారిపైన మరియు చర్చి పై దెవుని కను దృష్టి ప్రేమ వుండులాగున ప్రార్థించండి.
2. **మన పరిచర్య యొక్క నిరంతర విజయం**: దేవుని ప్రేమను మాటలలో మరియు చేతలలో పంచుకోవడానికి మనము నిరంతరము కృషి చెస్తుండగా మన ప్రయత్నాలన్నింటిపై దేవుని నిరంతర అనుగ్రహము ఉండులాగున ప్రార్థించండి.
3. **ఐక్యత మరియు స్థిరత్వం**: మనము మన చర్చిలలో సమాజములో ఐక్యత మరియు స్థిరత్వాన్ని కనుగొని, ప్రేమ, సమాదానము మరియు సమర్పణలో సంపూర్ణ సహకారంతో కలిసి పని చేస్తూ దేవుని పట్ల దేవుని సెవ పట్ల మనము అందరము పరితపించులాగున ప్రారించుము.
4. **యువలకులు దేవుణ్ణి సేవించుట** : మన చర్చిలోని యువతీ యువకులు దేవుని పిలుపుకు ప్రతిస్పందించి, పరిశుద్ధ చర్చికి సేవ చేయడానికి మరియు మన డయాసిస్ సెమినరీలకు, సిస్టర్స్ ఆఫ్ ది క్రాస్ (SOC) శిక్షణా కేంద్రాలకు మరియు మేజర్ సెమినరిలో శిక్షణ పొందుటకు ఎంపిక చేసుకొనులాగున ప్రార్థించండి.

5. **సిస్టర్స్ ఆఫ్ క్రాస్ (SOC)** ప్రతిష్ఠత **మరియు ప్లేస్మెంట్**: సిస్టర్స్ ఆఫ్ ది క్రాస్ (SOC) యొక్క రాబోయే ప్రతిష్ఠత సర్వీస్ మరియు వారి ప్లేస్మెంట్ విశయములో దేవుడు తన జ్ఞానాన్ని నాయకులకు అనగ్రహించి వారిని అవసరతలో వున్న వారికి దేవుడు తన ప్రేమను మరియు సందేశాన్ని అందించుటకు వారి ప్రతిభను  మరియు సమర్పనను  ఉపయోగించులాగున ప్రారించండి.
6. **పరిశుద్ధ సినడ్ సభ్యులు**: పరిశుద్ధ చర్చిని నడిపించడానికి మరియు పరిశుద్ధ చర్చి కోరకు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే బాధ్యతలను ప్రార్థనాపూర్వకంగా తీసుకొనుటకు  దేవుడు తన జ్ఞానమును , దయను, మంచి ఆరోగ్యంను  మరియు మానసిక మరియు  ఆధ్యాత్మిక బలాన్ని  అనుగ్రహించులాగున పరిశుద్ధ సినడ్ సభ్యులు అందరికొరకు  ప్రారించండి.

మన తండ్రియైన దేవుని ప్రేమయు ,మన ప్రభువైన యేసుక్రీస్తు కృపయు  మరియు పరిశుద్ధాత్ముని సన్నిధి సహవాసం ఇప్పుడును మరియు సదాకాలము  మీకు తోడుగా ఉండును గాక.

**+ సామ్యేల్ మోర్ థియోఫిలస్ ఎపిస్కోపా**
మెట్రోపోలిటన్ లోకమ్ టెనెన్స్